# సవారీ

తుమ్మేటి రఘోత్తంరెడ్డి

ఉత్తరం ఇచ్చిన ఆవ్యక్తిని ఆపాదమస్తకం ఓసారి పరీక్షగా చూశాడు. చెమటతో తడిసి ముద్దఅయిపోయాడు ఆ వ్యక్తి.

"నమస్తే....! అనికూడ అనకపాయె ఏందీ ? ఆఁ...." అనుకున్నాడు ప్రతాప రావు దొర.

"పేరేఁమిటి ?" దొరగారి ప్రశ్న.

"నారాయణ" ఆవ్యక్తి జవాబు. కళ్ళజోడు సవరించుకుని ఉత్తరం విప్పాడు ప్రతాపరావు. బావమరిది రాసినట్టుంది సంతోషం వేసింది. 'గబ గబ' చదవడం మొదలెట్టాడు.

ఉత్తరం చదివి సంతృప్తిగా నిట్టూర్చి నారాయణని ఉద్దేశించి,

"ఇంతేనా ? ఇంకేఁమైన నోటి'మత్‌లబ్' చెప్పాడా ?" అని అడిగాడు.

"ఊఁహూఁ ఏంచెప్పలేదు. జెప్పన రమ్మన్నరు గంతే" అన్నాడు నారాయణ.

"సరె నువ్వు వెళ్ళు" అన్నతర్వాత సైకిల్ తీసుకుని వెళ్తున్న నారాయణ కేసి మరోసారి 'గుర్తు'గా చూసి.... ఉత్తరం మడిచి జేబులో ఉంచుకున్నాడు. వేపచెట్టు చాటునుంచి "బర్సి" కట్టె కన్పిస్తోంది.

"అరేయ్ మల్లిగా...." అంటూ పిలిచాడు ప్రతాపరావు.

"అయా...." అంటూ వచ్చి ఆయన కూర్చున్న వాలుకుర్చీకి కొంత దూరంలో వినయంగా నిలబడ్డాడు మల్లిగాడు.

"నువ్వుతొందరగవొయ్యి సాకలోన్ని పిల్చుకరాపో. నడువ్ తొందరగపోవాలె."

"అయ్యా"అంటు తల విలువ్వగాతిప్పుతూ, పాతపంచను బుజంపై సరిచేసుకుంటు పరుగులాంటినడకతో చాకలి వాడవైపువెళ్ళాడు సుంకరి మల్లిగాడు.

వెళ్ళగానే బావమరదితో మాట్లాడవలసిన విషయాలగూర్చి ఆలోచనలో పడి పోయాడు ప్రతాపరావు- మాదిగల క్వార్టర్సు కంట్రాక్టు, హైస్కూల్‌బిల్డింగ్ కంట్రాక్టు ఇంకా పెద్దపెద్దవి చాలాచాలాఆలోచించి వెతికి పట్టుకుని 'దీపంఉండగానే ఇల్లు చక్క బెట్టుకోవాలి' అని అనుకోకపోయినా అటువంటినిర్ణయానికి వచ్చాడు- పావుగంటలో ఎదురుగావస్తున్న మల్లిగాన్నిచూసి.

"ఏఁవాయెరా ?" అంటూ నుదురుచిట్లించాడు.

"వాడు రాలేదుదొరా- పోరన్నితోలిండు" అంటూ వెనక్కితిరిగాడు పోరనికోసం. గోడపెచ్చులు ఊడదీస్తూ కొద్దిదూరంలో నిలబడిపోయాడు.

"అదె ? వానికేఁవైందట?" రావుగారికంఠంలో విసుగు కోపం.

"ఊరుడుకుమగ్గినపోలె నొప్పులుమొదలై గిప్పుడు గిప్పుడే ఎగిలివారంగ కాన్పు అయింది- నేను వాయిలాక్లో తక్కలాక్లో పోవల్సిఉంటదనిచెప్పి కొడుకును దోలిండు బాంచెన్."

"నొప్పులు పెండ్లానికా ? బిడ్డకా ?" నిజం తెలిసికూడ అడిగాడు వ్యంగంగా ప్రతాపరావు.

"వాని పెండ్లానికేదొరా ! కొడుకుపుట్టిండు-" మల్లిగాడు.

"తూ.... నీయవ్వ ! సిగ్గులేదురా ? కొడుకులు, బిడ్డలుకనేకఊడుకచ్చిందా ఇంకా వాడు పోరగాండ్లకనుడా ? వానవ్వ బరుకతి తక్కువ.... సంఘాలు, గింగాలుబెట్టి భూఁవులుకావన్నని, జాగలుకావన్నవి సింగసానఁవేత్తరుగని గిట్ల కుక్కలుగన్నట్టు పోరగాడ్లకనవద్దని చెప్పరేందిర సీవోళ్ళు"అంటూ లేచినిలబడి

"ఏడి ఆపోరడు ? బండిఅంత ఉరికత్తడా ?" సందేహంగా అడిగాడు.

"అదె? వానికేందఁడొరా? దుడ్డెపిల్లవున్నట్టువున్నడు ఏఁవైందివానికి?"

"ఇటొస్త్రిరపోడ గాడనిలవడ్తివి ?"అంటు పోరన్నిపిలిచాడు మల్లిగాడు. వాడు నేలచూపులుచూస్తూ వచ్చినిలబడ్డాడు మల్లిగానిచాటుకి.

"ఏం పేర్రా?...." దొరగారి ప్రశ్న,

"ఓదెలు" అయిష్టంగా మొగంపెట్టి చెప్పాడు వాడు.

"సరె పొయ్యి బండి తయారుచెయ్యండిర్రి" అంటూ ఆజ్ఞ జారీచేసి బంగళా లోపలికి వెళ్ళాడు టిఫిన్‌తిని బట్టలు మార్చుకోవడానికి.

.... .... .... .... ....

పాలేర్లకి, షెగేదార్లకి చెప్పాల్సిన విషయాలు చెప్పి బండెక్కాడు ప్రతాపరావు దొర. పగ్గాలు చేతికి అందించాడు మల్లిగాడు. దొర ఓదెలు వంక చూసిండు అది చూసి మల్లిగాడు ఓదెల్ను ఉద్దేశించి.

"నడువరా నడువ్ బండిముందట నడువు" అన్నాడు. ఓదెలు కొద్దిగా బిత్తర పోయి బండిముందు నడవసాగిండు. కాళ్ళకున్న పాత'హవాయి' చెప్పులు 'చిటుక్ చిటుక్' మంటుంటె. బండికికట్టిన కోడెలు పొట్టిగ దిట్టంగ ఉన్నయ్. తోకలు చురుగ్గా కదిలిస్తూ పరుగు మొదలెట్టినయ్. మెడలో 'గింగుర్లు' గలగల చప్పుడు

చేస్తున్నయ్. బండి ఊరుదాటింది ఊరు అవలి దొరగారి పెద్దమఱ్ఱివిడి తోటదాటింది. బండిముందు పరుగెత్తుతున్న ఓదెలికి శ్వాస వేగంహెచ్చింది. ఎగబీలుస్తూ దిగబీలుస్తూ పరుగెత్తుతున్నాడు. మెల్లగా నడవాలన్పిస్తుంది. కాని కోడెలు కాళ్ళు తొక్కినట్టు పైపైకే వస్తున్నాయ్. 'బండికిందపడితె సచ్చుడే' అనుకుంట శక్తిని కూడ దీసుకుంట పరుగెత్తుతున్నాడు. ఊరు దాటిన తర్వాత బండెక్కమంటడో ఏమోనని ఆశపడ్డాడు. ఇప్పుడు ఆశకి అవధి ఊరి పొలిమేర చేసుకుని పరుగెత్తుతున్నాడు. దాపటి కోడెపగ్గం ఊడిపోయింది. దొర బండి బలవంతంగా ఆపాడు. దాన్ని మళ్ళీ కట్టడంకోసం కోడె ముందు నిలబడి కడుతోంటే అది కొమ్ము విసిరింది. 'ఫటక్'మని ఓదెలు తలకి తగిలింది. తల దిమ్మెక్కినట్టుఅయింది. పగ్గంకట్టి పక్కకి జరుగుతోంటె కోడె చెప్పుపై కాలువేసింది. గూడ తెగిపోయింది తలదెబ్బతో బాధపడ్తున్న ఓదెలికి అది మరింత బాధకల్గించింది. ఏడ్పువచ్చినంత పనైంది. బండి మళ్ళీ సవారీ మొదలెట్టింది. బండి వెనుక తడిక పట్టుకుని పరుగెత్తుతున్న ఓదెలికి తల 'ధిమ్ ధిమ్' అని ఒకటేబాధ పైగా ఓ చేతిలో రెండు చెప్పులు.

సూర్యుడు పడమటి కొండల్లోకి జారుతున్నాడు. ఆకాశం చిత్రవర్ణాలతో.... చల్లనిగాలి సంధ్యారాగం పాడుతోంది. వాతావరణం అహ్లాదకరంగా ఉంది. 'మానేటి' గట్టుపొడవునా ప్రయాణం. ఏటిగట్టు, తాడిచెట్లు చాలా అందమైన దృశ్యాలు కదిలిపోతున్నాయ్. ఓదెలు ఇవేవి గమనించే స్థితిలో లేడు. వెళ్ళాల్సిన ఊరు ఎప్పుడు వస్తుందో! ఏమో? అనుకుంటూ బండికి కాస్తా వెనుకబడిపోతున్నాడు. అప్పుడప్పుడు వెనక్కిచూస్తున్న దొరగారు.

"నడపరా నడవ్ ఇగో ఈ కనవడే ఊరు దాటితె అచ్చేదె మనం బొయ్యేది" అంటూ బండివేగాన్ని కొద్దిగా తగ్గించాడు. బండి ఏటికాల్వలోకి ప్రవేశించింది. గిత్తలు కాల్వలో ఆగాయి. దప్పిక తీర్చుకున్నాయి. ఇంకా తాగినట్టునటిస్తూ దమ్ముతీర్చుకోవడం కోసం మూతులు నీళ్ళపైనే ఆనించాయి. వాటితీరు చూసిన ఓదెలుకు నవ్వువచ్చింది. కాల్వ ఎగువకువెళ్ళి దోసిలితో నీళ్ళుతీసుకుని ప్రక్షాళించి ఉమ్మి కడుపార నీళ్ళుతాగాడు. తాటిచెట్లపైనించి గాలి రయ్యిమని వీస్తోంది. తాటి ఆకులు గలగల శబ్దంచేస్తూ కదులుతున్నయ్. ఆ గాలిలో.... ఆ ఆకుల శబ్దసంగీతంలో కలిసి ఎక్కడి నుంచో ఉత్తేజకరమైన పాట విన్పిస్తోంది. 'బండెనుక బండికట్టి పదహారు బండ్లుకట్టి ఏ బండ్లెపోతవ్ కొడుకో నైజాంసర్కరోడా.........' అంటూ మైకులో కొంతమంది కలిసి పాడుతున్నట్టున్నారు. ఉద్వేగంతో.... ప్రతాపరావు దొర నుదురు చిట్లించి పాట విన్పిస్తున్న ఊరివైపు చూశాడు. విపరీతమైన జనసమూహం పోగైవున్నారు. ఇంకా దారీ తెన్ను

846

# నిర్బంధంలో సమ్మె

కార్మిక

ఉదయం ఐదున్నర....... సైరన్ కూత వినిపిస్తోంది. ఆకూత రోజటిలా వేలాదిమంది రక్తమాంసాలు భక్షించటానికి సిద్దంగాఉన్న బకాసురుని విజయ గర్వపు అరుపులాలేదు. భీముని చేత కోరలు పీకబడి కొరిప్రాణంతో కొట్టుమిట్టాడుతున్న ఆక్రందనలా ఉంది. ఆ కొరిప్రాణాన్ని కాపాడటానికా అన్నట్లు 20 మంది సాయుధ భటులు కాపలా కాస్తున్నారు.

ఎప్పటిలాగా బావి మీద... అరచేతిలో ప్రాణం పెట్టుకొని ఎన్నో అపాయాలను దాటి బ్రతుకు జీవుడా అని ఇవ్వాళటికి ఈ గండాలన్ని తప్పినవనే సంతృప్తితో బావుల నుండి బయటికివస్తున్న కార్మికులు లేరు. తను చేయబోయే కష్టాన్ని తలచుకుంటూ మరువలేని ఘోరాతి ఘోరమైన ప్రమాద సంఘటనలు జ్ఞప్తికి రాగానే గగుర్పాటుతో ఒళ్ళువణుకుతుంటె పెండ్లాం పిల్లలను తలుచుకుంటు కొండంత భారంతో నడుస్తూ....

---

అనకుండా పొరుగూళ్ళ జనం వస్తున్నారు ఆ బహిరంగసభకి. జనసమూహం మధ్య లోంచి.... సన్నగా దారి కన్పిస్తోంది 'పాపిడ'లా. ఆదారిలోంచే బండి వెళ్ళాలి. తలు. కుంటుంటె ఆపాట వింటుంటె ప్రతాపరావు దొర దవడలు బిగుసుకుపోతున్నయ్. జన సమూహం మధ్యలోంచి ఎఱ్ఱని జండా రెపరెపలాడ్తోంది. ఎవరో వీపుకి కోతలు పెట్టి కారం అద్దినట్టు ఇదైపోతున్నాడు. బండి అలాగే నిలబడిఉంది. దొరగారి మనసులో కొద్దిగా అనుమానం. కొద్ది దూరంలోఉన్న తాటిచెట్లలోంచి కావడి బుజాన వేసుకుని వస్తున్నాడొక గౌడు. బండి దగ్గరికి రానేవచ్చాడు.

"ఏంరా గౌడు! అక్కడజరిగేది ఏం మీటింగు ?" అంటూప్రశ్నించాడు.

"సంఘపోల్లది"అంటూ వెళ్ళిపోయాడుగౌడు. దొరగారు దారికిఇరువైపుల చూశాడు. పక్కదారులు కన్పించలేదు- అంతటా పచ్చనివరిపొలాలె. బండెనుక మనిషితో, మీటింగుమధ్యలోంచిపోతె ?" తల అడ్డంగాఊపుకున్నాడు- ఓమారు ఓదెల్ను, ఓమారు జనసమూహాన్ని రెపరెపలాడె ఎఱ్ఱజండానిచూసి నిట్టూర్చాడు.

"అరేయ్ ఎనుకబండెక్కు తొందరగపోవాలె" అన్నాడు ఓదెలు నమ్మలేనట్టు చూశాడు,

"ఎక్కరాగాడిదీ- ఎక్కు, ఎక్కుమంటె చెవులు ఇనవత్తలేవ్ !" కోపంగా అన్నాడుదొర.

భయంగా బండెక్కి వెనుక ఒదిగికూర్చున్నాడు ఓదెలు. కోపంగాఉన్న ప్రతాపరావుదొర. రెండుగిత్తల్ని రెండుదెబ్బలు కసిగాకొట్టాడు. బండిమళ్ళీ 'సవారీ' మొదలెట్టింది.